894) ముఖారి

ప॥ కడవరాదు హరి ఘనమాయ। తెగి విడువగరాదు వేసరరాదు ॥

చ॥ చూపుల యెదిటికి సోద్యంబైనది। పాపపుణ్యముల ప్రపంచము।
తీపులు పుట్టించు దినదినరుచులై। పూపలసంసారభోగములు ॥

చ॥ మనసులోపలికి మర్మంబైనది। జననమరణములశరీరము।
వెనవెనక తిరుగు వెడ లంపటమై। కనకపుటాసలకర్మములు ॥

చ॥ తగుమోక్షమునకు దాపైనదిదె। నగి హరి తలచిన నాలుకిది।
వెగటు దీరె శ్రీవేంకటపతియై। యగపడె నిపుడు పురాకృతము ॥